



''మే ఐ కమిన్!''

గిరిధర్ తలెత్తి చూసాడు. తలుపు దగ్గర నిలబడి వుంది ఒక అమ్మాయి.

''కమిన్'' నవ్వుతూ తలూపాడు గిరిధర్.

లోపలికి నడిచొస్తున్న ఆ అమ్మాయి...అమ్మాయిలా లేదు. బాపూ బొమ్మ లా వుంది. విరబూసిన పూలరెమ్మలా వుంది.

''నమస్తే!'' అతని టేబుల్ ముందు నిలబడి విష్ చేసింది.

రూపమేకాదు, మాట కూడా మధురంగానే వుంది.

''ప్లీజ్!'' కూర్చోమన్నట్లుగా ఆమెకి కుర్చీ చూపించాడు.

''థాంక్స్'' ఛైర్‌లో పొందిగ్గా కూర్చుంది.

కాటన్ చీర, మెడలో సన్నని గొలుసు, ఎడం చేతికి రిస్ట్ వాచ్, కుడిచేతికి ఒకే ఒక గాజు. చాలా సింపుల్‌గా కనబడుతున్నా ఎక్కడో రిచ్‌నెస్ ప్రస్ఫుటమవుతోంది ఆ అమ్మాయిలో.

''సర్...''

ఆలోచనల నుంచి తేరుకుని ఆమెవైపు చూసాడు గిరిధర్.

''ఎస్'' అన్నాడు చెప్పమన్నట్లుగా.

''నెలరోజుల క్రిందట మీ ఆఫీసులో స్టెనో పోస్టుకి ఇంటర్వ్యూలు జరిగాయి. రిజల్ట్స్ వారం రోజుల్లో తెలియజేస్తామన్నారు. నాకింతవరకూ ఎలాంటి ఇన్‌ఫర్మేషన్ రాలేదు.

ఆ పోస్టుకి కావాల్సిన అన్ని అర్హతలు నాకున్నాయి. అదీగాక ఈ ఉద్యోగం నాకు చాలా అవసరం'' చివరి మాటల్ని అస్పష్టంగా అంటూ అర్థింపుగా చూసింది. అందమైన ఆ కళ్లల్లో అభ్యర్థన, అసహాయత స్పష్టంగా కనబడుతున్నాయి.

''స్టెనో పోస్టు అప్పుడే ఫిలప్ అయిపోయింది. అయామ్ సో సారీ...''

ఆ అమ్మాయి నిరాశగా చూసింది. ఎక్కడలేని దైన్యమూ ఆమె కళ్లల్లోనే గూడు కట్టుకున్నట్టనిపించింది గిరిధర్‌కి.

''మీకు జాబ్ అంత అవసరమా?'' అడిగాడు ఆమెను పరీక్షగా చూస్తూ.

''చాలా అవసరం'' ఎంత అవసరమో 'చాలా' అన్న పదాన్ని నొక్కి చెబుతూ అంది ఆ అమ్మాయి.

టేబుల్‌మీద పేపర్ వెయిట్‌ని అటూ ఇటూ తిప్పుతూ ఏదో ఆలోచనలో పడ్డాడతను.

''సార్! ఇదిగో కావాలంటే నా సర్టిఫికెట్లు చూడండి

# నాకూ ఒక మనసుంది

వి.ఎస్

షార్ట్‌హ్యాండ్, కంప్యూటర్...''

''సరే...ఏ జాబైనా చేయగలరా?'' ఆమె మాటలకి మధ్యలోనే అడ్డొస్తూ అడిగాడు.

''ఎస్సార్. నేను పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌తోపాటు చాలా స్పెషల్ కోర్సులు చేసాను'' ఉత్సాహంగా అంది.

''నా పిఎ పోస్టు ప్రస్తుతం ఖాళీగా వుంది. మీరు చేయగలనంటే ఆ పోస్టు మీకిస్తాను.''

''థాంక్స్ ఎలాట్ సర్'' మెరుస్తున్న కళ్లతో అంది.

చెంపకు చేరదున్న ఆ కళ్లల్లో వింత వెలుగులు విరిగి పడుతున్నాయి.

''మీ పేరు?'' మెరుస్తున్న ఆ కళ్లనే చూస్తూ అడిగాడు గిరిధర్.

''అవని.''

''సీ...మిస్ అవనీ. నాకు ఏదైనా ఫ్రాంక్‌గా మాట్లాడ్డం అలవాటు. సో నా అభిప్రాయాన్ని ఫ్రాంక్‌గా మీకు చెబుతున్నాను'' ఒక్క క్షణం ఆగి ఆమెవైపు చూసాడు.

అవని శ్రద్ధగా వింటోంది. ఆమెనే చూస్తూ తిరిగి చెప్పడం ప్రారంభించాడు సూటిగా, స్పష్టంగా.

''నేను యమ స్ట్రిక్ట్ అనీ, సిన్సియర్ అనీ ఆఫీసులో చాలామందికి తెలిసిన విషయం. చాలా కొద్దిమందికి మాత్రమే తెలిసిన విషయం ఒకటుంది. అదే నా వీక్ పాయింట్. నా బలహీనత, ఫ్రాంక్‌గా చెప్పాలంటే నేను విమనైజర్‌ని. నువ్వు నాకు చూడగానే ఎంతో నచ్చావు. ఐ వాంట్ యూ, ఐ నీడ్ యూ...''

అవని మొహం వివర్ణమైంది. అపురూపమైన వస్తువేదో చేతికి అందినట్లే అంది చేజారిపోతున్నట్లు విలవిలలాడింది. నోట మాట రానట్టు అలాగే చూస్తుండిపోయింది.

రెండు నిముషాలు మౌనం.

గిరిధర్ ఆమె మొహంలో కనబడుతున్న ఫీలింగ్స్‌ని నిశ్శబ్దంగా పరికించాడు.

''పాత భావాలు పట్టుకుని వేలాడుతూ ఇది తప్పు అని ఒప్పు అని గిరి గీసుక్కూర్చోవడం తెలివి తక్కువ తనం. పైకి రావడం, జీవితంలో స్థిరపడడం ముఖ్యం. ఎలా పైకి వచ్చాం, ఎలా స్థిరపడ్డాం అన్నది ముఖ్యంకాదు. నీకిష్టమైతే సాయంత్రం ఏడుగంటలకి నా గెస్ట్‌హౌస్‌కిరా. రెండు మూడుగంటలు నాతో గడిపితే చాలు. నువ్వు ఊ అంటే నీ అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ ఇప్పుడే రెడీ అవుతుంది. బాగా ఆలోచించుకో. వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకు'' చెప్పడం ముగించిన గిరిధర్ ఆమె సమాధానం కోసం చూస్తూ కుర్చీ వెనక్కి వాలాడు రిలాక్స్‌డ్‌గా.

అప్పటివరకూ అతన్నే చూస్తూ అతని మాటలు వింటున్న అవని కళ్లు కిందకి వాల్చుకుంది. ఆమె మొహం కోపంతో ఎరుపెక్కింది.

దుఃఖాన్ని బలవంతంగా కంట్రోల్ చేసుకుంటున్నట్టుగా ఆమె పెదవులు బిగించింది. మౌనంగా కుర్చీలోంచి లేచింది. టేబుల్ మీదున్న తన బయోడేటా ఫైల్ అందుకుంది. అతని వైపైనా చూడకుండా వెనక్కి తిరిగింది.

''అవని'' నెమ్మదిగా పిల్చాడు గిరిధర్.

ఆమె ఆగింది. కానీ వెనక్కి తిరగలేదు.

''అవనీ! డోంట్ మిస్ ద ఛాన్స్. బాగా ఆలోచించుకుని ఈవెనింగ్ తప్పకుండా వస్తావని ఎదురు చూస్తుంటాను'' అన్నాడు.

అవని 'ఊ' అనలేదు, 'ఆ' అనలేదు. దుర్మార్గుడా, దుష్టుడా అని తిట్టలేదు. చెప్పు తీసుకుని తంతాను అని కాళిలా విరుచుకుపడలేదు. అలా అని అతని ప్రపోజల్‌కి యస్ అనూలేదు.

నిశ్శబ్దంగా వెళ్లిపోయింది.

గిరిధర్‌కి ఆమె ధోరణి అర్థం కాలేదు. కానీ ఆ అమ్మాయి బాగా హర్ట్ అయినట్టుగా గుర్తించాడు. సాంప్రదాయం, సంస్కృతి నరనరాన జీర్ణించుకున్న అమ్మాయిలా వుంది. ఇంతకూ ఆ మౌనానికి అర్థం ఏమిటి? ఎస్ అనా నో అనా?

ఎంతసేపు ఆలోచించినా అతనికి అవని మౌనానికి అర్థం తెలియలేదు. అసలు వస్తుందా రాదా? వస్తే ఎంత బాగుండును. ఆ అందాన్ని తనివితీరా ఆస్వాదించవచ్చు. అవని అందాలు, ఆలోచనలు...అతన్ని సాయంకాలం దాకా వెంటాడి వేధించాయి.

★★★

వేసవి సాయంకాలం కావడంతో ఆరున్నర దాటినా ఇంకా చీకటి పడలేదు. చల్లగా వీస్తున్న చిరుగాలితో ఆ సాయంకాలం చాలా ఆహ్లాదంగా వుంది.

కిటికీ రెక్కమీద చెయ్యివేసి బయటకి చూస్తూ నించున్నాడు గిరిధర్. అది అతని గెస్ట్‌హౌస్. ఎందరో అమ్మాయిలతో అతను నెరపిన శృంగార కేళికి అది మౌనసాక్షి.

''అవని వస్తే బావుండును'' పదే పదే కలవరిస్తున్నట్లుగా అనుకుంటున్నాడు గిరిధర్. అతని దృష్టంతా గేటు పైనే వుంది. అతని ఆరాటం, ఆలోచనలతో తనకేం సంబం

---

## A జోక్స్

### మాట వరస

''మీ అమ్మాయిని పెళ్లి చేసుకుందామనుకుంటున్నా. అవసరం లేకపోయినా మాటవరసకి మీతో చెపుతున్నా'' అన్నాడు గడుగ్గాయి.

''నాతో చెప్పాల్సిన అవసరం లేదని ఎవరన్నారు?'' ప్రశ్నించాడు అమ్మాయి తండ్రి.

''మీ ఫామిలీ డాక్టరు. అదే! మీ అమ్మాయికిప్పుడు మూడోనెల! ...కారణం నేనే!'' చెప్పాడా ఉద్దండుడు.

**-తటవర్తి రామచంద్రరావు** (న్యూఢిల్లీ)

### టాక్ లెస్

శోభనం రోజున స్వీట్‌నథింగ్స్ తెగచెప్తున్న భర్తను చిరాగ్గా చూస్తూ ''ఇక చాలు ఆపండి!'' అంది భార్య.

''ఎందుకని?'' ఆశ్చర్యంగా అడిగాడు భర్త.

''శోభనం రాత్రి 'వర్క్ మోర్ టాక్‌లెస్' పాటించమని చెప్పింది మా బామ్మ'' సిగ్గుపడుతూ చెప్పిందా భార్య.

**-తమ్మిశెట్టి భుజంగరావు** (పాలకొల్లు)

### అక్కడి నుంచే..

''మీ డాబా మీద ఈశాన్యంమూల నిలబడితే మీ పక్కింటావిడ నిన్ను చావగొట్టిందా? ఎందుకూ?''

''పైకప్పులేని వాళ్ల బాత్‌రూం కనిపించేది అక్కడినుంచేగా మరి!''

**-నభోమణి** (హైదరాబాద్)

---

# దంత సమస్యలు ముద్దుతో మాయం

ప్రపంచ వ్యాప్తంగా దంత సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతూ వస్తోంది. ''ప్రతి రోజూ రెండుసార్లు బ్రష్ చేసుకోండి. ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందు బ్రష్ చేసుకోండి'' అంటూ డెంటిస్టులు చెబుతూ వస్తున్నారు. అయితే ''ప్రతి రోజూ రాత్రి వీలయినంత ఎక్కువ సేపు గాఢంగా ముద్దు పెట్టుకోండి అది మీ దంత సమస్యలను దూరం చేస్తుంది'' అంటున్నారు పరిశోధకులు.



చికాగోలోని అకాడమీ ఆఫ్ జనరల్ డెంటిస్ట్రీ పరిశోధకులు ఏమంటున్నారంటే ''ముద్దు పెట్టుకోవడం కారణంగా నోటిలో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. లాలాజలంలో వుండే మినరల్స్ దంత క్షయాన్ని కలిగించే బ్యాక్టీరియాతో పోరాడతాయి. ముద్దు పెట్టుకునే సమయంలో లాలాజలం ఉత్పత్తి మామూలుగా కంటే మూడు రెట్లు ఎక్కువగా వుంటుంది. ఈ లాలాజలం నోటి దుర్గంధాన్ని తగ్గించటమే కాకుండా పళ్ల సందుల మధ్య ఇరుక్కుపోయిన ఆహార పదార్థాలను కడుపులోకి నెట్టేస్తుంది. ఈ భాగాలు అలా వుండిపోతే పళ్లలో రంధ్రాలు ఏర్పడటానికి కారణం అవుతాయి. ఆ విధంగా ముద్దు దంత సమస్యలను డెబ్బై ఎనభై శాతం తగ్గిస్తుంది'' అని అంటున్నారు.

అయితే కేవలం ముద్దు కారణంగానే మీ దంత సమస్యలన్నీ దూరం కావు. ప్రతి రోజూ రెండు సార్లు బ్రష్ చేసుకోవడం, ఏదైనా తిన్న వెంటనే నోరు కడుక్కోవడం లాంటి జాగ్రత్తలతో పాటుగా ఈ 'ముద్దుమందు'ను కూడా తీసుకుంటే మీ దంతాలు పది కాలాలపాటు ఆరోగ్యంగా మెరుస్తూ వుంటాయి.

**-శివ**

ధం లేనట్లుగా మరో పావుగంట సమయం గడిచిపోయింది.

గేటువైపే చూస్తున్న గిరిధర్ కళ్ళు హఠాత్తుగా మెరిసాయి. పసుపురంగు చీరలో ముద్దబంతి పువ్వులా నడిచొస్తోంది అవని.

గిరిధర్ పరుగులాంటి నడకతో ఆమెకెదురు వచ్చాడు.

''నీ కోసమే చూస్తున్నాను'' నవ్వుతూ అన్నాడు.

అవని నవ్వీ నవ్వనట్టు చిన్నగా నవ్వింది. ఆమె మొహం భావరహితంగా, నిర్లిప్తంగా వుంది.

''కమిన్'' లోపలకి దారితీస్తూ అన్నాడు గిరిధర్.

అవని అతని వెనుకే లోపలకి వచ్చింది.

గిరిధర్ మంచంమీద కూర్చుని ''రా...కూర్చో'' అన్నాడు ఆమెవైపు చేయి చాస్తూ.

ఆమె అతని పక్కన కూర్చోలేదు. మంచం పక్కనే వున్న సోఫాలో తలొంచుకుని కూర్చుంది. పసుపురంగు చీరతో పోటీ పడుతున్న శరీరచ్ఛాయ, నునుపైన చెక్కిళ్ళు. ముద్దొచ్చే చిన్ననోరు. రెప్పవాల్చకుండా చూస్తున్న గిరిధర్ ఆమెను ముద్దు పెట్టుకోవాలన్న కోరికని కంట్రోల్ చేసుకోలేక మంచంమీంచి లేచాడు.

అవని దగ్గరగా వెళ్లి నించున్నాడు. ఆమె మరింత ముడుచుకుని కూర్చుంది. ఆ బిడియం చూస్తుంటే అతనికి ముచ్చటేసింది. మరింత ముద్దొచ్చింది.

మామూలు కాటన్ చీర, అలంకరణ కూడా సింపుల్‌గా వుంది. అయినా తెలియని రిచ్‌నెస్ ఏదో ఆమెలో కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఏమిటది?

సోఫాలో ఆమె పక్కనే అతి సమీపంగా కూర్చున్నాడు. అవని కాస్త పక్కకి జరిగి ఒదిగి కూర్చుంది. గిరిధర్‌కి నవ్వొచ్చింది.

''కొత్తా? ఇంతకు ముందు ఎక్స్‌పీరియన్స్ లేదా?'' అడిగాడు.

అవని తలెత్తి చురుగ్గా చూసింది.

గిరిధర్ కాస్త తడబడ్డాడు.

''అహ...నా ఉద్దేశ్యం...'' అంటూ ఏదో చెప్పబోయి ఆగి మాట మార్చాడు.

''ఎందుకలా భయపడతావు? ఫ్రీగా వుండు'' అన్నాడు అనునయంగా. ఆమె మాట్లాడలేదు.

అవని చేతిమీద చెయ్యివేసాడు. అతని చేతికింద ఆమె చేయి చిరుగాలి సోకిన చిగురుటాకులా వణకడం గిరిధర్ గుర్తించాడు.

క్షణం తరువాత ఆమె సున్నితంగా అతని చేతి నుండి తన చేతిని తప్పించింది.

భుజాల మీద చెయ్యేసి ఆమెను తనవైపు తిప్పుకున్నాడు. అవని శరీరం సన్నగా కంపిస్తోంది. చూపులు భీత హరిణాలయ్యాయి.

ఆమె అధరాల వైపు వంగుతూ అతను హఠాత్తుగా ఆగిపోయాడు.

అవని కళ్లల్లో చెక్కిళ్లపై కారడానికి సిద్ధంగా వున్న కన్నీళ్ళు. గిరిధర్ ఆమెను వదిలేసాడు.

''ఇష్టంలేదా?'' అడిగాడు మృదువుగా.

అతని వైపు చూడకుండానే తల అడ్డంగా వూపింది.

''మరెందుకొచ్చావు?''

''వస్తేనే ఉద్యోగం ఇస్తానన్నారుగా. అందుకు'' వణుకుతున్న కంఠంతో అంది.

''నీకు ఉద్యోగం అంత అవసరమా?''

''చాలా''

''ఎందుకు? రెస్పాన్స్‌బిలిటీస్ ఉన్నాయా?''

''అవును.''

''జాబ్ ఇస్తానన్నానుకదా. ఎందుకలా ముడుచుకుపోతావు? బి ఫ్రీ''

''తప్పనిసరి పరిస్థితిలో ఇలా రావాల్సి వచ్చింది. నాకిలా జాబ్ సంపాదించడం ఇష్టంలేదు'' దుఃఖాన్ని దిగమింగుతూ చెప్పింది.

''ఎందుకిష్టంలేదు'' గిరిధర్ కళ్లల్లో ఆశ్చర్యం.

''నాకూ ఒక మనసుంది. కొన్ని ఆశలున్నాయి. ప్రిన్స్‌పుల్స్ ఉన్నాయి. మోరల్స్ ఉన్నాయి. నిజాయితీగా జీవించాలనే పట్టుదల వుంది. నా మోరల్స్ కోసం, నా వాళ్ళని బలి చేయలేక ఇలా రావాల్సి వచ్చింది. కానీ...'' ఆమె చెప్పడం ఆపింది.

''చెప్పు'' ఆలస్యాన్ని భరించలేనివాడిలా అడిగాడు.

## అద్భుతమైన కిడ్నీస్టోన్

ఆ రాయిని రత్నమనే, మణి అనో అంటేనే బావుంటుంది. దీన్ని సంస్కృతంలో హరితమణి అంటే, ఇంగ్లీషులో జెడ్ అంటారు. భూగోళంలో దొరికే అతి కఠోరమైన పాషాణాల్లో ఇది మొదటిది. అందుకే సంస్కృతంలో దీనికి మరో పేరు వజ్రమణి అని వుంది. ప్రాచీనకాలంలో ఈ రాయితోనే పనిముట్లు, ఆయుధాలు, ఆభరణాలు కూడా తయారు చేసుకునేవారు. దీనిలో అలౌకికమైన శక్తి కూడా వుందని కొందరి విశ్వాసం. ఔషధ గుణాలున్నాయని కొందరంటున్నారు. ఈ రాయి స్పర్శతోనే కిడ్నీలోని రాళ్ళు కరిగిపోతాయట. అందుకే దీనికి కిడ్నీస్టోన్ అని కూడా ఓ పాపులర్ పేరు వుంది.

సర్ వాల్టర్ రాలేగ్ అనే రచయిత తన గ్రంధంలో ఈ హరితమణి గురించి ఈ విధంగా వ్రాసాడు.

''అమేజనవాసులు ప్లీహము రోగగ్రస్తమైనప్పుడు బంగారాన్నయినా ఇచ్చి హరితమణిని తీసుకుంటారట. ఇది చాలా కఠోరమైన రాయి కావడంవల్ల గాల్‌స్టోన్ లేదా కిడ్నీస్టోన్‌ను ముక్కలు చేయగలదన్న నమ్మకం ప్రజల్లో నాటుకుపోయింది. సెంట్రల్ అమెరికాలోని ఆదివాసులు, రోగగ్రస్తమైన శరీర అంగాన్ని హరితమణితో స్పర్శింపజేసి ఆ రోగాన్ని నయం చేయడానికి ప్రయత్నిస్తారట. పిత్తదోషము, కాళ్లవాపులకు కూడా హరితమణి చూర్ణాన్ని ఉపయోగించి లాభాన్ని పొందుతున్నారు.



ముఖ్యంగా చైనాలో లభించే ఈ హరితమణి ఎక్కువ కఠినంగా వుంటుందట. దీన్ని ఎక్కువగా పవిత్రమైన కార్యాలకు వాడుతుంటారట. ఎవరికైనా రక్త హీనత కలిగినా, ఆస్మాలాంటి జబ్బులున్నా హరితమణిని అరగదీసి దాని రసాన్ని త్రాగిస్తే రోగం మాయమవుతుందట. స్వరమాధుర్యం, వెంట్రుకలు మెరిసిపోవడానికి కూడా హరితమణిని ఉపయోగించుకుంటూ వుంటారు. చైనా వైద్యుల విశ్వాసం ప్రకారం ఈ మణి ప్రభావంవల్ల శవాలు కూడా పాడవవట.

17వ శతాబ్దాంతంలో హరితమణితో తయారుచేసిన ఓ బొమ్మ దొరికింది. ఒక సేవకుడు పూజా పాత్రను చేత ధరించి ఓ దేవతకు పూజ చేస్తున్నట్లుగా చూపించబడి వుంది. చైనా ప్రజలు ఈ బొమ్మను చాలా విలువైనదిగా భావిస్తున్నారు. గొప్ప కళాఖండాల్లో ఇది ఒకటని అర్థం. హాన్ రాజ వంశస్థులు తమ అశ్వాల తలలను ఈ హరితమణులతో అలంకరించేవారట.

ఈ రాయితో తాయెత్తులు తయారుచేసి వేసుకుంటారు శుభం జరుగుతుందని. ఈ హరితమణి తాలూకు ఎన్నో మూఢ విశ్వాసాలు నేటికీ సభ్య దేశాల్లో వుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

న్యూజీలాండ్‌లోని మావోరిస్ జన జాతు ల్లో తావీజులను తయారుచేసుకుని వేసుకుంటారట. ఈ రాళ్లు వంశపారంపర్యంగా కొందరికీ, స్నేహితుల ద్వారా కొందరికీ దొరుకుతూ వుంటాయి.

చైనా ప్రజలు ఈ మణిని ఎంతో శ్రద్ధాభక్తులతో చూస్తూ వుంటారు. చైనా భాషలో దీన్ని 'యూ' అంటారు. ఆత్మ, శరీర సౌందర్యాన్ని తెలిపేటట్లు అర్థాన్నిచ్చే శబ్దమిది. దానము, నమ్రత, సాహసము, న్యాయము, వివేకము అను అయిదు గుణాలకు ప్రతీకగా ఆ మణిని కొలుస్తారు. చైనా సామ్రాట్టు హరితమణితో తయారుచేసిన చెప్పులను ధరించేవాడట.

ధార్మికమైన కళాకృతులెన్నో ఈ రాళ్ళతో తయారు చేస్తుంటారు. ఇవి చూపరులకు ఆశ్చర్యాన్ని కలిగే విధంగా రూపొందుతాయి. విచిత్రమేమిటంటే చైనాలో ఈ మణి దొరకదు. కానీ ఉపయోగం మాత్రం చాలా ఉంది. మరి అంత రాయి ఎక్కడ ఉంచి వస్తోంది? కొన్ని వేల సంవత్సరాల నుండి చైనాకు పశ్చిమ భాగంలో సిక్యాంగ్ అనే ప్రదేశముంది. అక్కడ నుండి ఈ నీలమణిని తరలించడం జరుగుతూ వుంటుంది. చివరకు చెప్పొచ్చేదేమిటంటే ఇలాంటిది ఎక్కడైనా దొరికితే తమ ఇళ్ళల్లో వుంచడం శుభప్రదం.

**-డా.సి.వి.కొండయ్య**

''చెప్పానుకదా. నైతిక విలువల్ని నేను గౌరవిస్తాను. ఆచరిస్తాను. ఈ రోజు నేను నా బాధ్యతల కోసం అవి నెరవేర్చడానికి ఉద్యోగం సంపాదించడం కోసం మీ దగ్గరకొచ్చాను. నాకు అపురూపమైన కల వుంది. నా శరీరాన్ని చివరికి నా చిటికెన వేలిని కూడా నా భర్తే మొదటిసారి తాకాలని, నా భర్తకి నన్ను నేను పవిత్రంగా అర్పించుకోవాలని...''

''ఊ...చెప్పు'' ఆసక్తిగా అడిగాడు.

''ఈ రోజు మీరు నా శరీరాన్ని మలినం చేస్తే?'' ఆమె చెప్పడం ఆపింది.

''ఆ...చేస్తే?'' అతను కుతూహలంగా ముందుకు వంగాడు.

''నేనీ జన్మలో పెళ్లి చేసుకోను'' ఖచ్చితమైన స్వరంతో అంది.

''ఎందుకని?'' గిరిధర్ ఆశ్చర్యంగా చూసాడు.

''ఒక మనిషికి నమ్మకద్రోహం చేయడం నాకిష్టంలేదు కాబట్టి!''

''అంటే?''

అవని తలెత్తి అతనివైపు చూసింది. ఈసారి ఆ చూపుల్లో బెదురులేదు.

''నేను నా శరీరాన్ని అప్పగించాక ఏమీ ఎరగనట్టు ఒక మగవాడిని పెళ్లి చేసుకుని వంచించలేను. అది ధర్మానికే విరుద్ధం.''


అవని మాటలు అతనికి వడగాడ్పులా తగిలాయి. హతాశుడై మాటలు రానట్టు అలాగే వుండిపోయాడు.

కాస్సేపటికి అతని వివేకం మేలుకుని పని చేయడం ప్రారంభించింది. తను కావాలని కోరి కోరనిదే తడవుగా ఎందరో అమ్మాయిలు తన ఒడిలో వాలడానికి సిద్ధంగా వున్నారు. అనుభవం తనకి కొత్తకాదు.

కానీ ఈ అనుభవం మాత్రం పూర్తిగా కొత్తగా వుంది.

బలవంతంగా ఒక అమ్మాయి నుండి అనుభవం పిండుకోవడం అంత అవసరమా?

అందులోనూ నైతిక విలువలకి ప్రాణమిచ్చే ఇలాంటి అమ్మాయి నుండి.




యువతలో విలువలు, ప్రమాణాలు రోజురోజుకీ దిగజారిపోతున్న ఈరోజుల్లో మోరల్స్ అంటూ వాటిని నిజాయితీగా పాటిస్తున్న ఒక అమ్మాయిని మలినం చేయడం ఎంతవరకు సబబు?

నే...వద్దు!

ధర్మానికి ప్రతీకగా ఈ అమ్మాయిని ఇలా వుండిపోనీ.

స్వచ్ఛతకి ప్రతిరూపంగా మిగలనీ.

అపురూపమైన ఆమె కల నిజంకానీ!

గిరిధర్ ఒక నిర్ణయానికి వచ్చినట్టు అక్కడి నుండి లేచాడు.

టేబుల్‌మీదున్న అప్పాయింట్‌మెంట్ లెటర్‌ని ఆమె చేతికందిస్తూ ''రేపే వచ్చి జాయినవు'' అన్నాడు.

''మరి...?'' అవని సంశయంగా చూసింది.

గిరిధర్ నవ్వాడు.

ఆ నవ్వు నిర్మలంగా వుంది.

''ఇందాక ఏమన్నావు? నాకూ ఒక మనసుంది అని కదూ? అవును. నీకూ ఒక మనసుంది. ఆ మనసుకి ఒక స్వచ్ఛత వుంది. దాన్ని కాపాడుకోవాలనే తాపత్రయం వుంది. దాన్ని అలాగే వుండనీ. ఐ డోంట్ వాంట్ టు స్పాయిల్ యూ. లే. లేచి ఇంటికి వెళ్ళు'' ఆరాధనగా ఆమెవైపు చూస్తూ అన్నాడు.

అవని నమ్మలేనట్టు చూసింది.

కళ్ళు కృతజ్ఞతతో కూడిన కన్నీటితో నిండిపోయాయి.

''సార్'' అంది అస్పష్టంగా మాట్లాడేందుకు మాటలు వెలికి రాక.

ఆమె శరీరంపై ఎక్కడెక్కడో తాకాలనుకున్న అతని చేయి ఆప్యాయతను సంతరించుకుని ఆమె తలపై పడింది.

అవని తలమీద సున్నితంగా టచ్ చేస్తూ ''బెస్టాఫ్‌లక్'' అన్నాడు మనస్ఫూర్తిగా.

అవని గబుక్కున ఆ చేతిని అందుకుని రెండు కళ్లకీ అద్దుకుంది. ఆమె కళ్లనీళ్ళు కృతజ్ఞతను తెలియజేస్తూ అతని చేతిని అభిషేకించాయి.

కృతజ్ఞతాభావంతో పూడుకుపోయిన గొంతును అతికష్టంమీద పెకిలించుకుంటూ ఒకే ఒక పదం మాత్రం పలకగలిగింది.

''థాంక్యూ''

సోఫాలోంచి లేచింది. రెండుచేతులు జోడించింది. జరిగింది ఇంకా నమ్మలేనట్టు కలలోలా నడిచి బైటికి వెళ్ళిపోయింది అవని.

గిరిధర్‌కి ఇదీ అని నిర్వచించలేని తృప్తేదో కలిగింది. అలాంటి తృప్తిని అతను ఇంతకు ముందెన్నడూ ఎరుగడు.

ఒక మంచి పని చేసానన్న ఆనందంతోకూడిన తృప్తి అది.

అతనికి హఠాత్తుగా ఒక విషయం గుర్తొచ్చింది.

''అవని నిరాడంబరంగా వున్నా మామూలు చీరలే కట్టుకున్నా ఆమెలో తెలియని రిచ్‌నెస్ ఏదో కనబడుతోంది ఏమిటది?'' అనుకున్నాడు.

ఆ 'ఏమిటి'కి అర్థం ఇప్పుడు తెలిసింది.

''అదే...అదే...మోరల్స్ తాలూకు రిచ్‌నెస్ అని, నైతిక విలువలకి మించిన రిచ్‌నెస్ మనిషికి ఏదీలేదని.''

ఒక కొత్త సత్యం ఏదో సవ్వడి చేయకుండా పువ్వులా అతని మనసులో విచ్చుకుంది.

★

# బ్రెయిలీలోకి తర్జుమా అవుతున్న ఖురాన్

ఆత్మవిశ్వాసమనే ఆయుధం చేతిలో ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదు. ఆ అబ్బాయిని చూస్తే ఆ విషయం నిజమేననిపిస్తుంది. సయ్యద్ నూర్ మహమ్మద్ షాకిర్ ఐదుసంవత్సరాల వయసులో గ్లాకోమా వల్ల కంటిచూపు కోల్పోయాడు. రక్తసంబంధీకుల మధ్య వివాహాలు జరిగినప్పుడు ఇలాంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే తన అంధత్వం గురించి అతనెప్పుడూ బాధపడలేదు. ఒకరకంగా నాకది వరం అంటాడు సయ్యదే. కళ్ళుండి ఉంటే నేనీప్రాజెక్ట్‌కు పూనుకొనేవాడిని కాదు అంటాడు.



ప్రస్తుతం అతను ఖురాన్‌ను బ్రెయిలీలోకి తర్జుమా చేసే పనిలో ఉన్నాడు. దీనిని అతడు 1996 జూన్‌లో ఆరంభించాడు. అరవై వాల్యూమ్స్ తర్జుమా చేయాలనేది సంకల్పం కాగా ఇప్పటికి ముప్పై వాల్యూమ్స్ పూర్తి అయిపోయాయి. స్కూల్లో చదువుకుంటున్న రోజుల్లోనే నాకీ ఆలోచన వచ్చింది అంటాడు సయ్యద్. ''క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో చదువుకునే రోజుల్లో బైబిల్, భగవద్గీతలను బ్రెయిలీ లిపిలో చదువుకున్నాను. భగవద్గీత శ్లోకాలు వల్లించినందుకు నాకు బహుమతులు కూడా వచ్చాయి. ఆ సమయంలో ఖురాన్‌ను బ్రెయిలీలోకి ఎందుకు తర్జుమా చేయకూడదు అన్పించింది. అదే కార్యరూపం దాల్చింది'' అన్నాడు. కొన్ని ఏళ్ల తర్వాత రాయబోయే సివిల్ సర్వీసు పరీక్షలకు ఓ ప్రక్కన తయారవుతూనే రోజూ ఆరుగంటలు ఖురాన్ తర్జుమా కోసం కేటాయిస్తున్నాడు. అతన్నించి నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉంది.

-కె.బి.కె